## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.28-02-2017.**

## పదవీవిరమణ చేసిన అడిషనల్ డి.సి.పి, హెడ్‌కానిస్టేబుల్‌కు ఆత్మీయ వీడ్కోలు

విధి నిర్వహణలో భాగంగా విజయవాడ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ విభాగాలలో సుదీర్ఘకాలం ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య పాలనలో చిత్తశుద్ధితో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి పదవీవిరమణ చేసిన ఇద్దరు పోలీస్ అధికారుల వీడ్కోళ్ళ అభినందన సభ ది.28-02-2017న నిర్వహించడం జరిగింది.

పోలీస్ కమిషనర్ కార్యాలయం నందు కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పదవీ విరమణ చేస్తున్న సిటీ స్పెషల్ బ్రాంచ్ అడిషనల్ డి.సి.పి. మరియు ఒక హెడ్‌కానిస్టేబుల్‌ను పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ సన్మానించి, వారికి పెంక్షన్ బెనిఫిట్స్ అందజేయడం జరిగింది.

**పదవీ విరమణ పొందిన వారి వివరాలు :**

(1) శ్రీ పి.నరసింహారావు గారు, సిటిస్పెషల్ బ్రాంచ్ అడిషనల్ డి.సి.పి.విజయవాడ సిటీ.

(2) శ్రీ యస్.కె.దస్థగిరి, హెడ్‌కానిస్టేబుల్ (నెం.1325), ఒన్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్

ఈ కార్యక్రమంలో జాయింట్ సి.పి. శ్రీ పి.హరికుమార్ ఐ.పి.యస్, అడ్మిన్ డిసిపి శ్రీ జి.వి.జి. అశోక్‌కుమార్ ఐపిఎస్, సిటీ స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీ ఎస్.రమేష్ బాబు, ఎ.ఒ. శ్రీ రాజాభాస్కర్ గారు, విజయవాడ పోలీస్ అసోషియేషన్ అధ్యక్షులు సోమయ్య, అసోషియేషన్ సభ్యులు వి.గోపి, మరియు పదవీవిరమణ చేసిన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు, సహచర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --